# నవ్వులా? అవి కావు... నవ పారిజాతాలు!!!

"ప్రశాంతి"

[గత సంచిక తరువాయి]

సత్యమూర్తి అంత ఆదరంగా రమ్మంటే కాదుపొమ్మనడానికి అంత గౌరవం తెలీనివాడ్నా? అసలు పరుల్ని నొప్పించడం సుతరామూ పడనివాడ్ని అంతేగాక కర్మసిద్ధాంతంలో పెద్ద నమ్మకంగలవాడ్నిగూడా.

అరుంధతీ వాళ్ళకి గుడ్డలుకొనడమే సాధర్మంగా భావించాగానీ, అందుకు ఆయన వాళ్ళింటికి ఆహ్వానించాలని అలా అలా వాళ్ళింటి కెళ్ళడానికి దారి సుగమంఅవాలనీ ఊహించలేదు. అన్నిటికీ మనం నిమిత్తమాత్రులంఅనుకొని లోపలకి అడుగుపెట్టలోయా.

అరవై డిగ్రీలో ఉన్న మెడవక్క చెంపకి అరచెయ్యిపెట్టుకొని వీధిగేటు పక్కగా పిట్టగోడ నానుకొని, విడిగి అతికిన చెరుకుగడలా నిలబడి శూన్యం లోకి ధ్యానం నిల్పుచూస్తున్న జయ నన్నుచూసి, చూసినచూపులో ఒంటి నరాలు కెప్పవిపించి, చిత్రంగా కళ్ళు తిప్పి అత్రంగా గేటుతీసి ముందుకు దారి చూసింది.

సత్యమూర్తి నన్ను ముందుగదిలో కూర్చోపెట్టి లోపలికి వెళ్ళాడు. గదినో యుగగచూస్తూ అందులో జయ ఒయ్యారంగా తిరగడం, స్నేహితులతో కబుర్లాడటం లాంటివి ఊహించుకొంటూ కూర్చున్నా.

ఐదునిమిషాలకి లోపలివేపున్న గది కర్టెన్ కాస్త తొలగించి, ఆ భాగంలో లేతాకు పచ్చ టెర్లిన్ చీర ఆక్రమించింది. ఆ వెంట ట్రేలో ఫలహారాల్తో అరుంధతి కనిపించింది.

"ఇప్పుడే తిన్నాంగా పాపా? ఇంకా ఎందుకో" బైటిపాపని లోపలి నీడని ఉద్దేశిస్తూ ఎందుకంటే ఇంతటి అతిథి వస్తే ఒంటిగా వదిలేసి లోపల్నుంచి ఏవో పంపడం ఏంమర్యాద చెప్పండి. మీరు ఎలాఉన్నా నాకుమాత్రం బాగోలేదు.

ఏంచెయ్యాలో తెలీక అరుంధతి నాకూ కర్టెన్‌కిమధ్య తనని తనవేణిలో ట్రేనిబ్యాలెన్స్‌చేస్తూ నిలబడిపోయింది. అరుంధతిని లోపలి కెళ్ళమని కళ్ళతో సైగచేస్తే తనూ సైలెంట్‌గా తల అడ్డంగా తిప్పింది

ఏం అనుకుందో గానీ జయే బయటికొచ్చి ట్రేను నాముందుంచి "ఫర్వాలేదు తీసుకోండి. ఆ హోటళ్ళమాత్రం రుచిగా మా ఇంట్లోనూచేస్తాం" అంది.

"ఇన్నిసార్లతింటే ఆరోగ్యం?..."

"అందుకే సంతోష్‌గాడికి రోజూ రెండు జేబుల చాక్లెట్లు నింపేవాళ్ళు"

నేను నవ్వేసి "మనం పిల్లలం ఎలా ఒకటిఅవుతాం!" వచ్చిన అవకాశం వదలగూడదు. అందుకే సంభాషణ పొడిగించా అరుంధతి జయ చెయ్యిపట్టుకొని "తినండిమాస్టారూ!" అంది ముద్దుగా.

జయ కాస్త చిత్రంగా కళ్ళాడించి "అందులో ఇవాళ మీ పుట్టింరోజుగా బోలు. తినకపోతే మీ శిష్యురాలు ఊరుకోదు" అనేసి లోపలికి వెళ్ళిపోయింది

అరుంధతి ఘటికురాలే! అప్పుడే కొత్తన్యూస్‌ని రిలేచేసేసింది.

సత్యమూర్తి భార్యతో బయటకి వచ్చి నన్ను చూపించి పరిచయంచేశాడు ఆ వెంట జయనాన్నగారూ వచ్చాడు. 'ఎవరో పాకగింటాయన వచ్చాడు' అని తెలిసి తలనెరిసినవాళ్ళూ వచ్చి చూశారు

బయఅమ్మమ్మ మా పిల్లలు చెప్పే దాకా తెలీలేదు. ఏమిటో పక్కవక్క ఇళ్లేఅయినా పలకరింపులు గూడా ఉండవు ఈ పాకుబస్తీలో అప్పుడప్పుడు వచ్చిపోతూఉండు నాయినా అంది.

నేను మాత్రం రానన్నానా! ఎప్పుడు రమ్మంటే అప్పుడు వచ్చెయ్యనూ!

సత్యమూర్తి భార్య రుక్మిణీదేవి అంది. "మావాడు మీకు ఎలాఅలవాటు అయాడో తెలెదు. మొన్నరాత్రి నిద్రలో గూడా మిమ్మల్ని కలవరించాడు" నేనూ కలవరిస్తున్నా, కానీ వరిస్తున్న దెవరు?

కబుర్ల మధ్య రెండుగంటలు గోవింద కొట్టాయి. ఇంక బయలుదేరాలి; ఎందుకంటే నాయిల్లు యోజనాల దూరం ఏంలేదు గాని వాళ్ళకి భోజనాల వేళ అయింది ఇంకాసేపుంటే భోజనానికి ఉండమనవచ్చు. ఉండి కతికితే తర్వాత అతకదని శాస్త్రంగదా!

[తరువాయి 14 వ పుట]

[గత సంచిక తరువాయి]

శ్రీ మాత్రే నమః

# తత్త్వ వాహిని

## (సూక్తిముక్తావళి)



శ్రీ రాజ రాజేశ్వరీ పీఠము

పీఠాధిపతి, అధ్యాత్మస్వరూపి స్వామి అంబాప్రసాద్, తేజస్వి

85. మాంసాహారము, శరీరమును మాంసము తయారు జేయు కొలిమిగా రూపొందించును. అందుచే మన శరీరమునకు, బుద్ధికి, అవసరములగు పదార్థములనిచ్చి, మన జ్ఞానాభివృద్ధికి తోడ్పడు సహజమైన శాకాహారము నుపయోగించుట శ్రేయోదాయకముగాదా!

86. 'బ్రహ్మజ్ఞానంతు బ్రాహ్మణః' కేవలము యజ్ఞోపవీత ధారణ ఒక మనుష్యుని నిజమైన బ్రాహ్మణునిగా చేయజాలదు. అది బ్రహ్మజ్ఞానము పొందుటకు ఉపకరణము మాత్రమే. కావున ప్రతివ్యక్తి కష్టపడి అట్టి జ్ఞానమును సమగ్రముగా నెరింగి, ఆత్మవిశ్వాసముతో 'బ్రాహ్మణోమమదేవత' యని కీర్తించవలెను.

87. ఈ జన్మలో నొనర్చిన ఆరాధన, ధ్యానముల ఫలితము, తప్పక ఉత్తర జన్మలో మనలను రక్షించగలదు. (సశేషం)

[7వ పుట నుండి]

నేను నరసింహంతో కలిసి వాళ్ళ దగ్గరింట్లో ఉంటున్నానని, వాడిప్పుడు ఊళ్ళోలేడని నేనో మూడొందల జీతగాడ్నని వాళ్ళకి మాటల్లో తెలిసింది. ఇరుకురోడ్డు పాడుబడ్డ కాలవలు పగిలిన పంపుగట్లు వెలగని లైటు స్తంభంతో, నేనూ ఆవీధిలో నాలుగేళ్ళుగా ఉంటున్నానని గూడా చెప్పా. ఇంకా రోజూ సాయింత్రం దవనం మరవంలాంటివి కొనుక్కు రావల్సిన అవసరం లేనివాడ్నని నేనే చెప్పా.

నా తొడమీద తలపెట్టుకొని సోఫాలో నిద్రపోతున్న సంతోష్‌ని అతికష్టం మీద లేపి తలుపుతీసుకొని ఎవరికీ కనబడకుండా 'గుర్తుంచుకోండి' అన్నట్లు ఓ చూపు జయ వేపు విసిరి తలుపుతీసుకొని బయటపడ్డా

నాగదిలో ఈ ..చేస్తూ పడ్డ ..నూ ..కుంటుండగా ప్యాంటుజేబు తోసిగా నన్ను చూసి నవ్వింది,

......అందులోని హీరో పెన్ స్థానభ్రంశం అయింది.

క్షణ సేపు ..., అది సంతోష్ దగ్గర జారి... అని గుర్తువచ్చింది.

'బాల వాక్కు బ్రహ్మ వాక్కు— వసివాడిన విధాత వాతే!' అ చిన్నారి చెయ్యి ఆ జయోపహారజీవని గీతను ఎలా మార్చి రాయడానికి తీసుకోదో! కానీ లే అనుకొన్నా.

తెల్లారి అరుంధతి సంతోష్ వెళ్ళిపోయారు.

[సశేషం]